నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

విశ్వావసు నామ ఉగాది





నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రతి సంవత్సరం మొదటి రోజును 'ఉగాది' అంటారు. తెలుగు క్యాలెండర్ ప్రకారం, ప్రతి సంవత్సరం చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. నేడు పండుగ జరుపుకోనున్నారు. ఈ ఏడాది.విశ్వావసు నామ సంవత్సరం మొదలు కానుంది ఉగాది పండుగలో ప్రధానమైనది ఉగాది పచ్చడి. తీపి, కారం, చేదు, పులుపు, వగరు, ఉప్పు వంటి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పచ్చడి. ఉగాది పచ్చడి తయారీ ఇలా ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహౌషధమని అంటారు పెద్దలు. మార్కెట్లో వంటకాలు సిద్ధం మానవ జీవన విధానం రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా పండుగ పూట చేసే వంటకాలు సైతం మార్కెట్లో అమ్మకానికి సిద్ధమవుతున్నాయి. రోజువారి జీవితంలో క్షణం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నం అయ్యే వారి కోసం వ్యాపారస్తులు సైతం వారి ఆలోచనలు కనుగుణంగా మార్కెట్లో పిండి వంటకాలు సిద్ధం చేస్తున్నారు. ఆచారంగా సిద్ధం చేసుకుని వంటకాలను మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సిద్ధం చేసి వినియోగదారులకు అందుబాటులోకి తెస్తున్నారు.





విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి



- ఎంజీయూ ఆకస్మిక పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ సర్వతోముఖాభివృద్ధికి సర్వదా సిద్ధమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఎంజీయూలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ను బడ్జెట్ గా మార్పునకు కొత్త కోర్సుల ప్రవేశ పెట్టే ప్రణాళికలను అందించాలని సూచించారు. ఉత్తమ పరిశోధనలు జరగాలని, విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. నాణ్యమైన విద్యనందిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్ట పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్సాగర్, సుధారాణి, డా. మారం వెంకటరమణారెడ్డి, డా నీలకంఠం శేఖర్, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

బైకును ఢీ కొట్టిన కారు.. ఒకరు మృతి

- ఇద్దరికీ తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పెద్దవూర



బైకు ను కారు ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం పెద్దవూర మండలం నీమానాయక్ తండా గ్రామ శివారులోని పుష్కర ఘాట్ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం... తిరుమలగిరి సాగర్ మండలం పిల్లిగుండ్ల తండా గ్రామానికి చెందిన సపావత్ బాబు (28) అతని భార్య అనిత, అతని బామ్మర్ది రమావత్ నరేష్ ముగ్గురు కలిసి పిల్లిగుండ్లతండా నుండి నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్‌లో అతని భార్య అనితకు చూపించేందుకు శనివారం ఉదయం ఏడున్నర గంటల సమయంలో మోటార్ సైకిల్ పై నాగార్జునసాగర్ నుండి పెద్దవూర వైపు వస్తున్నారు. మార్గమధ్యలో నీమ నాయక్ తండ గ్రామ శివారులోని పుష్కర్ ఘాటు దగ్గర వచ్చేసరికి ఎదురుగా పెద్ద ఊరు వైపు నుండి వస్తున్న జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఇన్నోవా కారు డ్రైవర్ రేలంపాటి భీమన్న మోటార్ సైకిల్ ఢీకొట్టాడు. బాబురావు ,అతని భార్య అనిత ,ఆమె తమ్ముడు రమావత్ నరేషులు అక్కడికక్కడే రోడ్డుపై పడిపోయారు. వారికి తీవ్రగాయాలయ్యాయి. ఘటన చూసిన జటావత్ గణేష్ బాబురావు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. 108 అంబులెన్స్ సహాయంతో నాగార్జునసాగర్‌లోని కమలా నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి బాబురావు అప్పటికే చనిపోయడని నిర్ధారించారు. అనిత, నరేష్‌కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ దావకానకు తరలించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.మృతుని తండ్రి సపావత్ భాష్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పల్లె రవిని పరామర్శించిన ఎమ్మెల్సీ సత్యం, సీపీఐ నేత పల్లా

నవతెలంగాణ - చండూరు



ఇటీవల కాలికి గాయమై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్, బి ఆర్ స్ సీనియర్ నాయకుడు పల్లె రవికుమార్ గౌడ్ ని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి , ఇటీవల ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెలికంటి సత్యం శనివారం మధ్యాహ్నం సరూర్ నగర్ లో గల ఆయన ఇంటికి వచ్చి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో ఉండాలని కాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘాల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ , బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ చెర్కు లింగం గౌడ్, నాయకులు రావుల వెంకటేష్ గౌడ్ , లవ్ కుమార్, ఈదులకంటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సత్యం కి సన్మానం

ఇటీవల ఎమ్మెల్సీ గా ఎన్నికై ఇంటికి వచ్చిన నెలికంటి సత్యం ని చండూరు మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ శాలువా కప్పి, పూలబోకేతో సన్మానించారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం

నవ తెలంగాణ-నార్కట్ పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ నాలుగవ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల వేసవి శిబిరం, రెండవ రోజు వాలంటీర్లు స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా వీధులు పాఠశాలను శుభ్రపరిచారు. అనంతరం అన్నేపర్తి గ్రామంలో చలివేంద్రాన్ని ప్రధానోపాధ్యాయులు బొడ్డు సీనయ్య ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బొడ్డు వీరస్వామి, సెట్ పంచాయతీ సెక్రటరీ ఎం విజయ మాజీ ఎంపీటీసీ పనస సైదులు తదితర గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలలు సృజనాత్మక కేంద్రాలుగా విలసిల్లాలి

నవతెలంగాణ-నకిరేకల్



పాఠశాలలు సృజనాత్మక కేంద్రాలుగా విలసిల్లినప్పుడే విద్యార్థులు స్వేచ్ఛాయుత అభ్యసనం కొనసాగించగలరని మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శనివారం తాటికల్ ప్రభుత్వ పాఠశాలలో బాల కవి సమ్మేళనం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కవిత్వం రాయడం ఆలోచనకు పదులు పెడుతుంది అన్నారు విద్యార్థి దశలోనే కవిత్వం రాయడం అలవర్చుకోవాలన్నారు. యోగా గురువు మాధగోని శంకరయ్య మాట్లాడుతూ ఉగాది పర్వదినం సాంప్రదాయాలను వాటి వెనుక ఉన్న శాస్త్రీయతను ముందు తరాలకు అందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం బాల కవులు చదివిన కవితలు సబికులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎం ఏ కరీం, పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్ రెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య, పద్మ పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కుల పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రతి ఒక్కరూ తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సాగర్ ఎస్ ఐ సంపత్ గౌడ్ అన్నారు శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఈ వన్ టైప్ నివాసగృహాల ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం మనకు హక్కులను కల్పించిందని వాటికి ఎక్కడ భంగం కలగకుండా చూడటానికి ప్రభుత్వం అన్ని విధాల తగిన చర్యలు తీసుకుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర రెవిన్యూ ఇన్స్పెక్టర్ దండ శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నకిరేకల్ పట్టణం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్క రాంభానేష్ ముదిరాజ్, అంతటి రాములు గౌడ్, దొమ్మటి సైదులు గౌడ్, పసుపులేటి కృష్ణారెడ్డి, సతీష్‌కుమార్, గాధగోని ఏడుకొండలు, కే.ప్రవీణ్, వాలుగొండ వెంకటేశ్వర్లు, సంగిశెట్టి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణుమూర్తి మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 19 వ వార్డు కు చెందిన దేశోజు విష్ణుమూర్తి అనారోగ్యంతో మరణించగా మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు, కొండ వెంకన్న , గంగాధర పద్మావతి, బొప్పని యాదగిరి, సమ్మెట అఖిల్, కోడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం సందర్భంగా ఆలయ పూజారి జిగురు లక్ష్మీనర్సింహ్మ మూర్తిచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ ఉప్పల రమేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాంగ శ్రవణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు

నల్లగొండ జిల్లా పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో విశ్వా వాసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమము శనివారం చండూరులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షుడు గంజి ముత్యాలు, రాష్ట్ర పద్మ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి భోగ మహేష్ పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు మస్నా తిరుపతయ్య, కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ, ముఖ్య సలహా దారు ఐటిపాముల రాజలింగం, జిల్లా పద్మ బ్రాహ్మణ కార్యవర్గం పద్మ బ్రాహ్మణ పురోహితులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా మోహన్ నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులుగా రమావత్ మోహన్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్‌నాయక్‌లు నియామక పత్రాలను అందజేశారు. సాగర్ విజయ్ విహార్ లో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ తండాలలో వైద్య సౌకర్యాలు లేక ఉపాధి లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన దృష్టి సారిస్తే తప్ప అభివృద్ధి జరగదని అన్నారు.అనంతరం వీరితోపాటు పెద్దవూర మండలం ఉపాధ్యక్షులు గా రమావత్ కిరణ్ నాయక్,తిరుమలగిరి సాగర్ మండల సహాయ కార్యదర్శి జటావత్ వెంకట్రాం నాయక్ జటావత్ సర్దార్ నాయక్ లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మెగావత్ భాస్కర్ నాయక్, టిఆర్జిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్,గౌరవ సలహాదారుడు జటావత్ రాములు నాయక్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సభావత్ గులాబీ, తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి వస్తున్నాడు... వడ్లు తీయండి'

- రైతులపై మండిపడ్డాధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హెలికాప్టర్ వస్తుంది మీ వడ్లు తీసేయండి అంటూ అధికారులు రైతులను బెదిరిస్తున్నారు. అధికారులతో రైతులు ఎంత వాదించినా అధికారులు మాట వినటం లేదు. తమ సొంత పొలంలో ఆరపోసుకున్న వడ్లు తీసేయాలని రైతుల మీద అధికారుల హుంకుం చూపిస్తున్నారు. మేం చెప్తే ఇప్పటికిప్పుడు వడ్లు తీయాల్సిందే వీడియోలు తీసి ఏం చేస్తారు ఏం చేయలేరు అంటూ ఎమ్మార్వో దౌర్జన్యం చేస్తున్నారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో జరిగింది. నేరేడుచర్లలో ధాన్యం ఆరబోసుకున్న పొలం వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలి, అర్జెంట్‌గా ధాన్యం మొత్తాన్ని ఖాళీ చేయాలని అధికారులు రైతులపై ఒత్తిడి చేశారు. ఇప్పటికిప్పుడు అంటే కుదరదని, అయినా మా సొంత పొలంలో వడ్లు ఆరబోసుకున్నాం హెలిప్యాడ్ కోసం మా వడ్లు ఎందుకు తీయాలి అని అధికారులను రైతులు నిలదీశారు. కావాలనే తమను వేధిస్తున్నారని రైతులు మండి పడ్డారు.

'మా ఇంటికి పోయేందుకు దారేది'

నవతెలంగాణ-చండూరు



తన ఇంటికి వెళ్లే దారిని కొందరు మూసివేసి తనను, తన కుటుంబాన్ని చంపుతామని బెదిరిస్తున్నారంటూ గట్టుప్పల్ మండలం నామపురం గ్రామానికి చెందిన దళితుడు భీమనపల్లి మారయ్య ఆరోపించారు. శనివారం ఆయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రితం గ్రామంలో భూమి కొనుగోలు చేసుకొని ? భూమిలో ఇల్లు కట్టకొని నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఇప్పుడు కొందరు గ్రామస్తులు ఈ దారితో ఎలాంటి సంబంధం లేని భీమనపల్లి నరేష్ తండ్రి నర్సింహా, భీమనపల్లి లింగయ్య, భీమనపల్లి యాదయ్య లు అక్రమంగా దారిలో రాతి కడ్డీలు నాటి ఇంటికి పోకుండా చేశారని తెలిపారు. దీనిపై ఈ నెల 22 వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. గత ఎనిమిది రోజులుగా ఇంటికి పోయే దారికి మూసివేసి అధికార పార్టీ నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికే సీఐకి కూడా ఫిర్యాదు చేసానని అధికారులు వచ్చి చూసి పోయారుగాని దౌర్జన్యానికి పాల్పడిన వారి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఏ సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా 'నా దారికి అడ్డు వచ్చి నన్ను నా కుటుంబాన్ని దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ చంపుతామని బెదిరిస్తున్న వారి పై చట్టరీత్యా చర్య తీసుకుని నా దారికి వేసిన రాతికడీలను పెన్సింగ్ తొలగించి మమ్మల్ని సాధారణ జీవనం గడిపే విధంగా సహకరించాలని అధికారులను డిమాండ్ చేశారు. దారికి అడ్డంగా నాటిన పెన్సింగ్ ను పరిశీలించి వెళ్లిన ఎస్ఐ, తహశీల్దార్ లు దానిని తొలగించడానికి చర్యలు తీసుకోకపోగా వచ్చే నెల 4వ తేదీన సర్వే చేయిస్తామని అంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకొని పెన్సింగ్ తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరాడు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణ యాదవ సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేశబోయిన పాండు యాదవ్, ఉపాధ్యక్షులుగా కదిరి సైదులు, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల హరికృష్ణ యాదవ్, జాయింట్ సెక్రెటరీగా ఏశబోయిన వెంకట యాదవ్, కోశాధికారిగా బొల్లం యశ్వంత్ యాదవ్, కార్యవర్గ సభ్యులుగా జాల ఉపేందర్ యాదవ్, ఎల్లంల శంకర్ యాదవ్, నవీన్‌యాదవ్, వెంకటేష్ యాదవ్ ఎన్నికయ్యారు. కాగా నియామక పత్రాలను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్ మట్టిపల్లి కవితా వీరు యాదవ్, నాయకులు గుండబోయిన యాదగిరి, గుండబోయిన శ్రీనివాస్, ఏర్పుల వెంకన్న, కొమరయ్య, కదిరి వెంకన్న, సాయన్న, చింతల ముత్యాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చమ్మ మృతికి ఎమ్మెల్యే వీరేశం నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకి చెందిన పగిల్ల పిచ్చమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతగా పనిచేయండి



ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సాధారణ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి వివిధ గ్రాంట్స్ నుండి రూ. 48 కోట్లు నిధులతో అంచనాల బడ్జెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో రెగ్యులర్ ఉద్యోగాలను నియమించుకొని పారదర్శక పాలన అందించేందుకు ముందుకు పోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం కింద 300 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నకిరేకల్ పట్టణంలో తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయం తోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలను పునర్నిర్మించుకునేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీనికోసం ఆర్ అండ్ బి స్థలం, పంచాయతీరాజ్ స్థలం, మార్కెట్ స్థలాలను మునిసిపాలిటీకి ఇచ్చేలా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను బస్టాండ్ కు, బస్టాండ్ ను స్థానిక పోలీస్ స్టేషన్ కు మార్చేందుకు ఆయా శాఖల మంత్రులను కలిసినట్లు తెలిపారు. ఆయా శాఖల నుండి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. నకిరేకల్ పట్టణంలో నీటి ఎద్దడిని నివారించేందుకు అద్దెకు బోర్లను తీసుకుంటామని, అత్యవసరమైతే ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసే విధంగా చూస్తామన్నారు. దీనికోసం అత్యవసర నిధిని అందిస్తామన్నారు. సన్నధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాకు రూ. 500 బోనస్ రైతులకు ఇచ్చామన్నారు. దీంతో రాష్ట్రంలో సన్నధాన్యం సాగు పెరిగిందన్నారు. ఉగాది నుండి రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్, కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి

చేనేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం స్థానిక డైయింగ్ భవనంలో నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం 84వ సాధారణ మహాసభ పర్సన్ ఇన్చార్జి చిలుకూరి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ ప్రాంతీయ ఉపసంచాలకులు బి. పద్మ, ఏడి ఎస్. ద్వారక్ , డివో ఎన్. ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు గంజి ఎల్లయ్య, పొట్ట బత్తుల వెంకటేశం, దేవులపల్లి వెంకటేశ్వర్లు, జెల్ల లక్ష్మీనారాయణ, బాల్నే వెంకటేశ్వర్లు, చిలుకూరి జనార్ధన్, కొంపల్లి పద్మ కోట కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి.. ఎమ్మెల్యే

కేతపల్లి : క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తూ శారీరక దారుఢ్యాన్ని



పెంపొందిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని గుడివాడ గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ షేక్ లతీఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల వీరయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

బంగారు నంది అవార్డు అందుకున్న శ్రీరాములు

నవతెలంగాణ-పెనపహాడ్

పెనపహాడ్ మండలంలోని గాజుల మల్కాపురంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ, వివిధ నవలలు వాసిన రచయిత, సాహితీవేత్త,, డాక్టర్ బెల్లంకొండ శ్రీరాములు హైదరాబాదులోని బిర్లా సైన్స్ ఆడిటోరియంలో బంగారు నంది అవార్డు అందుకున్నారు. మెగా హెల్పింగ్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన, 2025, జాతీయ పురస్కారాల్లో భాగంగా,కౌగిలి, అనే నవల ద్వారా ఇట్టి



అవార్డుకు ఎంపిక అవ్వగా, ప్రముఖ సినీ హాస్య నటుడు , మాజీ మంత్రి, బాబు మోహన్, సినీ యాక్టర్స్ చేతుల మీదుగా బంగారు నంది అవార్డు అందుకున్నట్లు, డాక్టర్ బెల్లంకొండ శ్రీరాములు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన పట్ల సైదులు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందారు.ఆయన ఆకుపాముల సింగిల్ విండో సభ్యునిగా ఉన్నారు.సంఘలో అప్పుదారుడిగా ఉండడంతో గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం వర్తించినట్లు ఆ సంఘం చైర్మెన్ వల్లపురెడ్డి రాంరెడ్డి తెలిపారు.ఈ మేరకు శని వారం మృతుడి భార్య నిర్మలకు రూ.లక్ష చెక్కును అందించామన్నారు. సంఘం పరిధిలోని రైతులకు సేవలందించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ఆయన వెంట సంఘం సీఈఓ పోలంపల్లి శ్రీనివాస్ ఉన్నారు.



ఫూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

- రాజ్యాంగం రద్దుకోసం బీజేపీ కుట్రలు
- ప్రవీణ్ పగడాల మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు

నవతెలంగాణ-సూర్యాపేట

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామాల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఆ సంఘం జిల్లా స్థాయి వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు ఉన్నాయని తెలిపారు.దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి చేయడం లాంటి ఘటనలు, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం, రచ్చబండ మీద కూర్చోనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగుతున్నాయని దుయ్యబట్టారు.పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగు తుందన్నారు. వాటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు సక్రమంగా అమలు చేయడంలేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే, అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందని తెలిపారు. కులవివక్ష అంటరానితనం కుల దురహంకార హత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ లాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని మనువాద బిజెపి సర్కార్ రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యం కావాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి ఆర్ఎస్ఎస్, బిజెపి చేస్తున్న కుట్రలు కుతంత్రాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్లోని రాజమండ్రి వద్ద జరిగిన క్రైస్తవ బోధకులు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు ఉన్నాయని వాటిని



నివృత్తి చేయాలంటే సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కొవ్వూరు టోల్ ప్లాజా వద్ద సిసి ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రవీణ్ పై జరిగిన దాడికి హత్యకు కారకులెవరో పోలీసులు బయటపెట్టాలని పేర్కొన్నారు. కులం పేరుతో మతం పేరుతో మనుషులను హత్య చేసే సంస్కృతిని విడనాడాలని కోరారు. కుల, మతాల పేరుతో జరిగే హత్యలపట్ల పౌర సమాజం స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకట రమణ, జిల్లా ఆఫీస్ బేరర్స్ పిండిగ నాగమణి, టేకుల సుధాకర్ ,దుర్గారావు, ఇరుగు రమణ, జిల్లా నాయకులు పరంగి కృష్ణ, కొమ్ము విజయ్,పబ్బతి వెంకన్న, అబ్రహం,రవి, బత్తుల లక్ష్మణ్,రవీందర్, కొమ్ము మధు,ధనమూర్తి, లింగయ్య, బిక్షం,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హుజూర్‌నగర్‌లో ముఖ్యమంత్రి బహిరంగ సభ

- సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సన్న బియ్యం పథకాన్ని హుజూర్‌నగర్‌లో ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. హుజూర్ న గర్ పట్టణ పరిధిలోని పనిగిరి గట్టు రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రాంగణంలో సుమారు 50 వేల మందితో బహిరంగ సభ నిర్వహణకు సభా వేదికను సిద్ధం చేశారు. ఎస్పీ నరసింహ, కలెక్టర్ తేజస్‌నంద లాల్‌పవార్ ల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 30న సాయంత్రం 5:45 లకు స్థానిక పనిగిరి గట్టు మోడల్ కాలనీ వద్దకు హెలికాప్టర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేరుకుంటారు అక్కడ నిర్మాణంలో ఉన్న మోడల్ కాలనీ పరిశీలించి అక్కడినుండి 6:05 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా



స్థానిక రాజీవ్ ప్రాంగణానికి 6 గంటల 15 నిమిషాలకు చేరుకుంటారు .అక్కడ ఏర్పాటుచేసిన సభా ప్రాంగణంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి ప్రసంగించనున్నారు .తిరిగి 7:30 ల కు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ కు చేరుకోనున్నట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు సన్న బియ్యం పథకం లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా శనివారం స్థానికంగా సభ ఏర్పాట్లను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి అధికారులతో మాట్లాడారు.

భారీ బందోబస్తు ఏర్పాటు....

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. శనివారం హుజూర్ నగర్‌లో ఆయన బందోబస్తు నిర్వహణ పరిశీలించి సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు.బందోబస్తు నిర్వహణకు గాను 1500 మంది సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు.స్థానికంగా వివిధ రోడ్లలో ఏర్పాటుచేసిన స్థలాల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయాలని కోరారు.

ట్రాఫిక్ ఆంక్షలు...భారీ వాహనాల దారి మళ్లింపు...

హుజూర్‌నగర్ మీదుగా కోదాడ-మిర్యాలగూడ వెళ్లే భారీ వాహనాలను దారి మళ్లింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మ.1 గంట నుండి రాత్రి 12 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. లారీలు, ప్రయివేట్ బస్సులు, కంటేయినర్లు, గూడ్స్ మొదలగు భారీ వాహనాలకు ఆంక్షలు వర్తిస్తాయని తెలిపారు.

ఉత్తమ సోషల్ వర్కర్‌గా జాతీయ ప్రతిభా పురస్కారం

- గుండెపంగు రమేశ్‌కు బంగారు నంది అవార్డు

నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ తాను చేసిన విశిష్ట సామాజిక సేవలను గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ జాతీయ ఉత్తమ్ సోషల్ వర్కర్‌గా బంగారు నంది అవార్డు ప్రకటించింది.కోదాడకు చెందిన గుండెపంగు రమేష్‌కు ఈ పురస్కారం దక్కడంపై పట్టణానికి చెందిన ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.శనివారం హైదరాబాదులోని బీఎం బిర్లా సైన్స్ మ్యూజియంలో వివిధ రంగాల సామాజిక సేవలలో విశిష్ట సేవలు అందించిన, వారికి జాతీయ పురస్కారాలు పేరిట బంగారు నంది అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా సినీ నటుడు,కమెడియన్,పొలిటీషియన్ బాబుమోహన్ చేతుల మీదుగా ఉత్తమ సోషల్ వర్కర్‌గా జాతీయ పురస్కారం,బంగారు నంది అవార్డును అందుకున్నట్లు



అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏండ్ల నుంచి రక్తదానం, నేత్రదానం లాంటి సేవా కార్యక్రమాలే కాకుండా ఎన్నో సామాజిక,సంక్షేమ,సేవా కార్యక్రమాలను చేశానని, వ్యక్తిగతంగా 50 సార్లు రక్తదానం చేసి,6వేల యూనిట్ల రక్తాన్ని దాతలు నుండి సేకరించి,రక్తం అవసరమైన రోగులకు,ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమైన వారికి,రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు, యాక్సిడెంట్లో ప్రమాదాల ద్వారా రక్తాన్ని కోల్పోయినవారికి, స్వచ్ఛందంగా ఉచితంగా రక్తదానం చేయించడం జరుగుతుందని,ఇవేకాక మొక్కలు నాటడం,ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులు,నేత్రదాన కార్యక్రమాలు,రక్తదాతలకు అవార్డుల ప్రదానోత్సవం,ప్రమాద బీమా పట్టాలు పంపిణీ,జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు లాంటి ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు నా సేవలను గుర్తించి జాతీయ పురస్కారం,బంగారం నంది అవార్డుతో సత్కరించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీల పోరుగర్జనను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తిరుమలగిరి

ఏప్రిల్ 2 న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర బీసీల పోరుగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో పూలేబిఅంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల పోరుగర్జన వాల్ పోస్టర్లు శనివారం ఆవిష్కరించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాల ఉద్యమ పోరాటాల వల్ల రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన నిర్వహించి విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను ఈనెల 17న రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం, ఆ బిల్లులను అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి సిపిఐ, ఎంఐఎం,తో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించయన్నారు. ఈ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించినందుకు బీసీ సంక్షేమ సంఘం ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అసెంబ్లీలో ఆమోదించిన ఈ రెండు బిల్లులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపించిన విద్యా , ఉద్యోగ, రాజకీయ బిల్లులకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ బిల్లులకు చట్టం చేసి ఆమోదించాలన్నారు. లేకపోతే దేశవ్యాప్తంగా ఓబీసీ శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో దేశవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ పోరుగర్జన సభను విద్యార్థులు, యువకులు, కళాకారులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొత్తగట్టు మల్లయ్య, వంగరి బ్రహ్మం,ముద్దంగుల యాదగిరి, పులిమామిడి సోమయ్య, పులిమామిడి బిక్షం, కాసాని శ్యాం యాదవ్, అంబటి మహేష్ గౌడ్, సుంకరి కిరణ్, శీలం ఉపేందర్ గౌడ్, గూడూరు వెంకన్న, మద్దూరి శేఖర్, రవి, శ్యామల రమేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

- 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట

పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో తోపా అందజేయడం జరిగిందని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక విద్యానగర్ లో 100 ముస్లిం కుటుంబాలకు తోపా పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. పేద ముస్లిం ఇంట పండుగ వాతావరణ నింపేలా రంజాన్ తోపాను పంపిణీ చేశామని తెలిపారు. పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు, బట్టలు, బియ్యం అందజేయడం వల్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు.మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులు అవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు. ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి



వెంకటేశ్వర్లు, మిరియాల కృష్ణమూర్తి, మీల వంశీ, మిరియాల శివకుమార్,బెజ్జగం పని, మిట్టపల్లి రమేష్, నల్లపాటి రమేష్, మంచాల శ్రీనివాస్, బద్దం రాజిరెడ్డి, తాటిపర్తి మాధవరెడ్డి, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బద్దం మధుకర్ రెడ్డి, ఉల్లి రామాచారి, కోసుల శ్రీనివాస్, జాకీర్ బాయ్, హబీబ్,లతీఫ్, బాబా, కుక్కడపు బిక్షం, ఇస్మాయిల్, సందీప్, అనిల్, వేణు, కార్తీక్, రసూల్, జావిద్, మేడిగా ఉమా, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జూనియర్స్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన గుండ్ల ప్రసాద్

నవతెలంగాణ-తిరుమలగిరి

బీహార్‌లో జరుగుతున్న జాతీయస్థాయి జూనియర్స్ హ్యాండ్ బాల్ పోటీలకు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన గుండ్ల ప్రసాద్ ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గుండ్ల ప్రసాద్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సైనిక్ స్కూల్ రుకుమాపూర్ చొప్పదండిలో చదువుతున్నాడు అత్యంత ప్రతిభ కనబరిచి



జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కాగా సూర్యాపేట జిల్లా నుండి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కాగా తల్లిదండ్రులు గుండ్ల వెంకటయ్య మల్లమ్మ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

నియోజకవర్గ ప్రజలకు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ముందస్తుగా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మీయ, అనుబంధాన్ని గుర్తించే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడి లాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుసుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే ఈ విశ్వవసు నామ సంవత్సర సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో , సోదర భావంతో కుల మత రాజకీయాలకు అతీతంగా కలిసిమెలిసి ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ప్రజలకు శుభం కలుగుతూ సరికొత్త ఆశలతో, ఆలోచనలతో ఆనందంగా ఉంటూ ప్రజల సమగ్ర అభివృద్ధి చెందాలని కోరారు.



ఈద్గాకు వచ్చే ముస్లింసోదరులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలకు ఈద్గాకు విచ్చేయనున్న నేపథ్యంలో, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శనివారం స్థానిక ఈద్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి, సౌకర్యాలను సమీక్షించారు.సోమవారం రంజాన్ పండుగ జరుగనున్న నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారుల నుంచి జనగామ క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గా వరకు వెళ్లే మార్గాలను పరిశీలించి, ట్రాఫిక్ వ్యవస్థ, పారిశుద్ధ్య ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ముస్లిం సోదరులు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి పండుగలు జరుపుకుంటారని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,ఏపీసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి ల ఆదేశాల మేరకు ముస్లింలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడుఅరాద్ అలీ,పట్టణ, రూరల్ సిఐలు వీర రాఘవులు, రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు జహీర్,అభినవ్,వీరన్న నాయక్,రీయాజ్ మోలిసాబ్, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మట్టపల్లి మహాక్షేత్రంలో పంచాంగ శ్రవణం

నవతెలంగాణ-మఠంపల్లి

తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వావసునామ సంవత్సరాన్ని పురస్కరించుకొని మట్టపల్లి మహాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు పంచాంగ శ్రవణం ఉంటుందని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, చెన్నూరి విజయకుమార్,కార్యనిర్వహణఅధికారి సిరికొండ నవీన్ శనివారం తెలిపారు.ఈ విషయమై వారు మాట్లాడుతూ స్వామివారికి ప్రాతః కాల ప్రత్యేక పూజలు,అభిషేకములు,విశేష అర్చనలు దేవాలయ అర్చకులచే నిర్వహించబడుతుందన్నారు.సాయంత్రం 5:00 గంటల నుండి పంచాంగ శ్రవణం అత్యంత వైభవంగా నిర్వహించబడునని, భక్తులు,ప్రజలు హాజరుకావాలని కోరారు.

రక్తదానం మహాదానం

నవతెలంగాణ-కోదాడటౌన్

అన్ని దానాల్లో కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి..మరొకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబీఎం ట్రస్టు సభ్యులు అన్నారు.శనివారం కోదాడ వైష్ణవి హాస్పిటల్‌లో నకిరేకంటి సుందర్‌రావు అనంతగిరి గ్రామం వారికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబీఎం గ్రూప్ సభ్యులైన కోదాడకు చెందిన అమరబోయిన శ్రీకాంత్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నామని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఇప్పటివరకు ఈ ట్రస్ట్‌కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబీఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచండి

నవతెలంగాణ-కోదాడటౌన్

రాజీవ్ యువ వికాస పథకం గడువు పెంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఉగాది, రంజాన్ సెలవులతో పాటు ఆదివారం కావడంతో పాటు అనేకమంది యువతి, యువకులు దరఖాస్ చేసుకోవడం వలన క్యాస్ట్,ఇన్‌కం, సర్టిఫికెట్లు ఇవ్వడంలో తహసీల్దార్ ఆఫీస్ లో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కొరకు యువతీ యువకులు ఆశగా వారం రోజుల నుండి తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నారన్నారు.అయినా క్యాస్ట్ సర్టిఫికెట్ చేతికి రావడం లేదన్నారు.అందుకే ఏప్రిల్ 15వ తారీకు వరకు గడువు పెంచి యువతి యువకుల్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బడుగు, బలహీన వర్గాలకు సరైన వేదిక టీడీపీ

నియోజకవర్గ ఇన్‌చార్జి నాతాల రాంరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బడుగు బలహీన వర్గాలకు సరైన వేదిక టీడీపీ పార్టీ అని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నాతాల రాంరెడ్డి అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక ఎన్టీఆర్ పార్కులో ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ కూడు, గూడు, గుడ్డ నినాదంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు సమాజ మార్పు కోసం టీడీపీని స్థాపించారని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై టీడీపీ పుట్టిందని పార్టీ పెట్టిన వ్యక్తి లేకున్నా నేడు పార్టీ అధికారంలో ఉందన్నారు. నాడు ఎన్టీఆర్ బీసీ రిజర్వేషన్లు తెచ్చాడని, చట్ట సభల్లో మహిళలకు వాటా కల్పించాడని, 2 రూపాయలకు కిలో బియ్యం ఇస్తే నేడు పార్లమెంట్లో లో కేంద్రం చట్టం చేస్తుందన్నారు. క్రమశిక్షణకు నిజాయితీకి మారు పేరు టీడీపీ పార్టీ అని తెలిపారు. తెలంగాణాలో ఆధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గాజుల వెంకన్న, చివ్వెంల మండల అధ్యక్షులు ధారావత్ వెంకన్న, పెన్పహాడ్ మండల అధ్యక్షులు శెట్టిపల్లి సైదులు, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు ఏర్పుల లింగయ్య, ఎస్సీసెల్ అధ్యక్షులు నకిరెకంటి నాగయ్య, గోవిందాచారి, క్రిష్ణ, చంద్రశేఖర్, నర్సింగ్ నాగయ్య, మాజీ సర్పంచ్ సోమగాని లింగయ్యలు పాల్గొన్నారు.



సూర్యాపేటలో..

కోదాడటౌన్: తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని తెదేపా మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబురాలు ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి భయ్యా నారాయణ, కోడె వాసు,గుల్లపల్లి సురేష్, దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు నాగేశ్వరరావు, చాపల శ్రీనివాసరావు, పిట్టల శోభన్‌బాబు, కొల్లు నరసయ్య గుండు నాగేశ్వరరావు, రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

గరిడేపల్లి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడంతోనే పేదలందరికీ స్వాతంత్రం లభించిందని టీడీపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గరిడేపల్లి లో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యపడిందన్నారు. గతంలో పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎన్టీఆర్ చంద్రబాబులు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలను ఆదుకున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఈ ప్రాంతంలో విద్య, వైద్య ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణలో మిగులు బడ్జెట్ ఉందంటే దానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కారణమన్నారు. అణగారిన వర్గాల పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు కీసర నాగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చెల్లా వంశీ, పార్లమెంట్ నాయకులు పోలగాని సురేష్‌గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రవి నాయక్, హుజూర్నగర్ పట్టణ నాయకులు తమ్మిశెట్టి రాములు, నాయకులు మామిడి వెంకన్నగౌడ్, నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల: తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆపార్టీ జిల్లా నాయకులు దండెపల్లి నరేష్ ఆధ్వర్యం లో శనివారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. భానా సంచ కాల్చి కేక్ కట్ చేసి సంబరారు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి నియోజక వర్గ ఇన్చార్జి ఆకారపు రమేష్ పాల్గొనీ పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో వున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ రాజాకీయ్యల్లో ప్రభావం చూపిస్తుందని,పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీ చేస్తుందని అన్నారు.పార్టీ బలోపేతానికి పార్టీ అభిమానులు, కార్యకర్తలు కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలోమద్దిరాల.నియోజక వర్గ ఇన్చార్జి ఆకారపు రమేష్, జిల్లా నాయకులు దండెంపల్లి నరేష్,మండల నాయకులు జలగం నరేష్, ఆకుల రమేష్,పాల్వాయి బాలయ్య, నాయకులు బొందేకొల శివ,కొమ్ము లింగయ్య, కొడిశాల లింగయ్య,గిరిశెట్టి సందీప్ చామకూరిశ్రీను,నరేందర్, చిలువేరుముత్తయ్య పాల్గొన్నారు.



గరిడేపల్లిలో..

నోటుబుక్స్, ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు సీనియర్ జర్నలిస్టు భూపతి రాములు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడి ఫౌండేషన్ విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు దాతల సహకారం అందజేసినట్లైతే పాఠశాలలో అభివృద్ధి సాధిస్తాయని విద్యార్థుల్లో ఆశాభావం పెరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, మల్లేశ్,ఉపాధ్యాయులు చౌదర్ రెడ్డి, మేడి కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణగూడెంలో పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-పెనపహాడ్

మండలంలోని నారాయణగూడెం దళితవాడలో శనివారం తహసీల్దార్ బాలు, ఎంఆర్ఐ, రంజిత్ రెడ్డితో కలిసి పౌర హక్కుల దినోత్సవం, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో, ప్రజలంతా సమానమేనని చెప్పారు. గ్రామంలో కుల, మతాల, అతీతంగా ప్రజలు మెలగాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో ప్రజలు కలిసి మెలిసి ఉండాలని ఎమ్మార్వో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని దాసిరెడ్డి గూడెంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామీ ఆలయ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దంతూరి పరమేష్, ఉపాధ్యక్షులుగా ఫకీరు అనంతరెడ్డి, రాపోలు రవిశంకర్, ప్రధానకార్యదర్శిగా కూనపురి శ్రీశైలం, సహాయ కార్యదర్శిగా రాపోలు గోపి, కోశాధికారిగా బాలగోని మధు, ప్రచార కార్యదర్శిగా రావుల చంద్రారెడ్డి, కార్యవర్గసభ్యులుగా నారి సత్తయ్య,పాలోజు బ్రహ్మాచారి, శ్యామల పాపయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కొమిరెల్లి సంజీవరెడ్డి, బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, దంతూరి యాదయ్య, కూనపురి చంద్రయ్య, గోద అచ్చయ్య, పాలోజు బ్రహ్మాచారి, పాలోజు రాజయ్య,దంతూరి నరేష్‌కుమార్,గోధుమగడ్డజంగారెడ్డి,కూనపురి స్వామి, రాపోలు యాదయ్య పాల్గొన్నారు.

వేతనాలు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మున్సిపాలిటీ సిబ్బంది తమ వేతనాలు ఇప్పించాలని కోరుతూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ని యాదగిరిగుట్టలోని నివాసం వద్ద మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.సమస్యలు పరిష్కరించాలని ముక్తకంఠంతో కోరారు. తమకు ప్రభుత్వం పెంచిన నెలకు వెయ్యి రూపాయలు దాదాపు 13 నెలలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని ఇప్పించమని ఎమ్మెల్యేను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో జి.వెంకటయ్య,కె.పెద్దరమేశ్, సిహెచ్.యాదగిరి,ఏ మల్లేష్, కే జయమ్మ,కే బాలమ్మ ,జే పద్మ , కె.యాతేలమ్మ, కే.రాజయ్య తదితరులు ఉన్నారు.

ముత్తిరెడ్డి గూడెంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రోజు రాత్రి సీపీఐ గ్రామ శాఖ మహాసభ పసుల నరసింహ ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం మాట్లాడారు.గ్రామసమస్యలపై పోరాటాలు చేయాలని, సీసీరోడ్లు, అండర్‌డ్రయినేజీ, వీధిలైట్లు, మంచినీటి వసతి వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా పసుల నరసింహ ,సహాయ కార్యదర్శులుగా మచ్చ పాండు, కంచర్ల మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా బొడిగేసుదర్శన్, మంచాల రాధమ్మ ,మంచాల పద్మ, దేవల బాలరాజు, మంచాల అనసూయ, దూశెట్టి అండాలు, ఆడెపు నర్సింలు ,మంచాల సుగుణలను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సీపీఐ మండలసహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, శివమ్మ,బండి అనసూయ, కలమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

తైబజారు బహిరంగవేలం పాట రూ.95.500

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పురపాలక సంఘంలో 2025-26గాను శనివారం భువనగిరి మున్సిపాలిటీలో తైబజార్ బహిరంగ వేలం పాట నిర్వహించారు. నిలిగొండ శివశంకర్ అత్యధికంగా రూ.95,500 పాట పాడి తై బజార్ వసూలు చేసే టెండర్‌ను దక్కించుకున్నారు.

ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రతినెలా చివరి రోజున జరిగే పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా శనివారం భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ హాజరై, మాట్లాడారు. పౌరహక్కుల దినోత్సవంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారుల హాజరై, ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలున్నా, అధికారుల హాజరు శాతం మాత్రం ఆశించినంతగా ఉండడం లేదన్నారు. గ్రామాల్లోని ప్రజల మధ్య అనైక్యత , కుల వివక్షలు, అంటరానితనం, కుల బహిష్కరణలు, పరువు హత్యలు, చేతబడి లాంటి సామాజిక రుగ్మతలతో పాటు, భూసమస్యలు, తాగు నీటి సమస్య శ్మశానవాటికలోని సౌకర్యాలు, పాఠశాల లోని సమస్యలు పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లోని పిల్లల ఆరోగ్యం, రక్షణ కోసం తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా వేసవిలో పిల్లలు ఒంటరిగా ఉండడం వల్ల ఇబ్బందులు కలుగకుండా చూడాలని, బాల్య వివాహాలు చేయరాదని కోరారు. పౌరహక్కుల దినోత్సవ సమావేశంలో భువనగిరి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాం, ఏపీఎం దినకర్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ భూక్యా గుండురావు, ఎఎస్ఐ యాదయ్య పంచాయతీ కార్యదర్శి హేమలత, అమ్మా ఆదర్శ కమిటీ చైర్మెన్ కలకొండ సరిత, ఆరోగ్యశాఖ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, ఆశావర్కర్ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్‌అనిత, గ్రామ కారోబార్ సత్తయ్య, గ్రామస్తులు మొలుగు మహేష్, నర్సింహా పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ 23వ వార్డులో నివసిస్తున్న మైనార్టీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగలలో రంజాన్ పండుగ కూడా ప్రముఖమైందన్నారు.చెడు భావనలను, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు ప్రేమ దయ సౌభ్రాత్య గుణాలను పంచుతాయన్నారు.అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నువ్వుల రాజు, బర్రె నరేందర్, భుషపాక రవి, గోపిరాజు ప్రభాకర్, రాము, సాయి, మహేందర్, నాగరాజు పాల్గొన్నారు. ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రజలందరికీ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడగెల రేణుక ప్రదీప్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య 98వ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ సాయుధ విప్లవ రైతాంగ పోరాటయోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతిని విజయవంతం చేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నరసింహ విజ్ఞప్తి చేశారు. శనివారం కురుమసంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దొడ్డికొమురయ్య వర్ధంతిని ఏప్రిల్ 3న గ్రామాలలో మండలకేంద్రాలు, జిల్లాకేంద్రంలో నిర్వహించాలని కోరారు. సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ, మండల, పట్టణ, జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సుబ్బురు బీరుమల్లయ్య కురుమ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు జాన సత్యనారాయణ, డొకె బాలకృష్ణ, పేరపురాములు, ప్రధానకార్యదర్శి కాదూరి అచ్చయ్య, కోశాధికారి చిన్నంబాలరాజు, దొడ్డికొమురయ్య విగ్రహ కమిటీ చైర్మెన్ సోము రమేష్, నాయకులు మోటె బుచ్చయ్యకురుమ బర్ల డేవిడ్, ఏగ్గిడి శ్రీశైలం, కొడేమహేందర్, ఎమ్మెలక్ష్మయ్య, బండపర్వతాలు,తుప్పటి భిక్షపతి, రేగుశేఖర్, కొన్నే మల్లేష్, శ్రీను పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాకలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్‌రెడ్డి సౌజన్యంతో ఆ గ్రామంలోని 65 మంది ముస్లిం కుటుంబాలకు రంజన్ తోఫాలు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భీమనబోయిన భిక్షపతి,జడిగే భిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్, భీమనబోయిన నరసింహ,వెలిసోజు విష్ణు చారి,పబ్బు సత్తయ్య, ఇంద్రారెడ్డి,షేక్ సైదులు,షేక్ మౌలానా,షేక్ ఖాసిం, ముద్దసాని శేఖర్‌రెడ్డి, జడిగే మహేష్,ఉకుర్తి భిక్షపతి,మొగిలిపాక పెంటయ్య,జడిగే మల్లయ్య,ముద్దసాని వెంకట్‌రెడ్డి,షేక్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కేవీ ఘనవిజయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు శనివారం, ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ కంపెనీ, కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ, బీఎంఎస్ కూటమి ఘన విజయం సాధించాయి. సీఐటీయూపై సుమారు 30 ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్‌కేవీ విజయం సాధించింది.బీఆర్ఎస్‌కేవీ విజయంతో కంపెనీ గేటు ప్రాంగణంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు చేసుకున్నారు.

నాల్గోరోజు కొనసాగిన శిబిరం

నవతెలంగాణ-రాజపేట

జాతీయ సేవా పథకం (ఎన్ఎస్.ఎస్) ఎస్ఆర్. జూనియర్ కళాశాల ఆలేరు వారి ఆధ్వర్యంలో నాలుగవ రోజు శనివారం శిబిరం కొనసాగుతోంది. రఘునాథపురంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సింగం అనిల్ కుమార్ పాల్గొన్నారు.



మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) పోరుబాటలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని వార్డులలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పర్యటనలు చేసి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికై మున్సిపల్ ఆఫీస్ ముందు శనివారం ధర్నా నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ జి.రామలింగంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కారానికి సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం చేపట్టామన్నారు.వార్డులలో రోడ్లు,మోరీలు, వీధిలైట్లు వంటి సమస్యలు పేర్కొన్నాయని, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుస్సేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు నాలుగేండ్లవుతున్నా అది నిరుపయోగంగా ఉన్నదన్నారు. దానిలో నీరు నింపి నల్లాలద్వారా కాలనీ ప్రజలకు సరఫరా చేయాలని కోరారు.అర్బన్ కాలనీలో అండర్‌డ్రయినేజీలు పూర్తి చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్డు వేయాలని పాత వివేరాహోటల్ వెనక భాగంలో ఉన్న కాలనీలో పై భాగానికి నీటి కోసం మ్యానువల్స్ ఫిట్టింగ్ ఏర్పాటు చేయాలని, సింగన్నగూడెం, ఎల్బీనగర్‌లో, రాంనగర్, తారకరామానగర్‌లో అండర్‌డ్రయినేజీ, రోడ్లను వేయాలని కోరారు.పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా దగ్గర ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఇంటిగ్రేట్ మార్కెట్ భవనం పనులు పూర్తయినా ప్రారంభించలేదన్నారు.వెంటనే ప్రారంభించాలన్నారు. అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించాలని సింగన్నగూడెం దగ్గర శాంక్షన్ అయిన అండర్‌పాస్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇంటి టాక్స్‌లు,నల్లాబిల్లులు, అపరాధవడ్డీ రుసుములను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కారం కానిపక్షంలో భవిష్యత్తులో పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి, పట్టణ కమిటీ సభ్యుడు వల్దాసు అంజయ్య, దండుగిరి, పట్టణ నాయకులు మాయరాణి, ఎండి రియాజ్, తాళ్లపల్లి హరీష్, ఎండి.జావిద్, బి.నరేష్, తూర్పాటిలింగం, గౌటి మంగా, లక్ష్మీబాయి, బండారు నవనీత, బొమ్మలత పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



భువనగిరిలో..

భువనగిరికలెక్టరేట్ : బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణానికి 500 కోట్ల రూపాయలు కేటాయించి, తక్షణమే పూర్తి చేసి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సాగునీరందించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ(ఎం) భువనగిరి మండలం కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించే అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కల్యాణ్‌కు వినతిపత్రం అందజేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షలివ్వాలని, మండలవ్యాప్తంగా లింక్ రోడ్లు, కాల్వపై బ్రిడ్జిల నిర్మాణం, ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల రూపాయల నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని కోరారు. గ్రామాలలో నేటికీ ఇండ్లు, ఇండ్లా స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని, ఆయా గ్రామాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల కింద నిర్మాణానికి రూ.10 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని అయా గ్రామాల్లో లింకు రోడ్ల సమస్య ఉన్నదని, వాటిని పరిష్కరించాలని కోరారు. అనాజిపురం రాయవహడు మధ్యన, బస్వాపురంలో ఉసిల్లవాగు మధ్యన, ముత్తిరెడ్డిగూడెంలో బసవపురం కాల్వపైన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ దగ్గర కృష్ణాపురం, పెంచికల పహాడ్ ఇతర గ్రామాలకు పోవడానికి జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేయాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి ప్రాజెక్టును పూర్తి చేసి భువనగిరి చెరువు ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని, ఆ నీటి ద్వారా అనాజిపురం చెరువును నింపాలని డిమాండ్ చేశారు. ఇంకా పెండింగ్ లో ఉన్న రుణమాఫీని, రైతు భరోసాను రైతులకు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పేరుక పోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మద్యపురం బాలనర్సింహ, శాఖ కార్యదర్శులు బోడ అంజనేయులు, నేదునూరి వెంకటేశం, కూకుట్ల కృష్ణ, మండల నాయకులు దయ్యాల మల్లేశం, నరాల చంద్రయ్య, గుండెబోయిన దానయ్య, బండి శ్రీను, తోటకూరి నాగరాజు, ఐలయ్య, మల్లేష్, తెల్జూరి మాణిక్యం, గంగాధరి భాను, ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు ఎర్రబోయిననర్సింహ, మేకలభాను, చిన్నం కృష్ణంరాజు, సబిత, బాసాని యాదయ్య, సిలువేరు సత్తయ్య, బోనగిరి రాములు, పల్లెర్ల స్వామి, నర్సింహ, పద్మ, చంద్రమ్మ, జంగంపల్లి రాజు, ఎలిమినేటి ఐలయ్య, నారికాడపు రమేష్ పాల్గొన్నారు.



ఆలేరులో...



బొమ్మలరామారంలో..

పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు,పెన్షన్లు ఇవ్వాలని కార్యాలయం ముట్టడి

ఆలేరుటౌన్: పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు కోరుతూ ఆలేరు పురపాలక సంఘంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లబ్దిదారులు పురపాలక సంఘ కార్యాలయాన్ని ముట్టడించారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి వెంటనే మంజూరు చేయాలని ఉదయం 10 గంటలకే లబ్ధిదారులందరూ సీపీఐఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని పట్టణంలోని పేదలు ఇండ్లు ,ఇండ్ల స్థలాలు , రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పాదయాత్ర ముగింపు సందర్భంగా నేడు మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేపట్టామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ,ఇండ్లు, ఇండ్ల స్థలాలు ,వితంతు ,బీడీ కార్మిక పెన్షన్, వికలాంగ ఒంటరి మహిళ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు నిర్మించడం కోసం, ఇంటి స్థలం లేని పేదలకు పట్టణంలో ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని చెప్పారు. సుభాష్ నగర్ ,మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాలయం వరకు ములుగు కాలువ నిర్మాణం చేపట్టాలని, కాటమయ్య బస్తీ నుండి పెద్దవాగు వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని ,కాటమయ్య బస్తి నుండి జాతీయ రహదారి వరకు రోడ్డు వేసి , వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న పెద్దమ్మ వాడ ,కుమ్మరి బస్తీలను, రక్షించడం కోసం పెద్దమ్మ గుడి నుండి, ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆలేరు పట్టణ ప్రజల తాగు, సాగునీరు సమస్య తీర్చడం కోసం, తక్షణం ఆలేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలని చెప్పారు అనంతరం స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు అన్నింటిని స్వీకరించి వాటిని మళ్లీ వెరిఫికేషన్ పంపిస్తామని, అర్హులకు ఇండ్లు, స్థలాలు, పెన్షన్లు ,రేషన్ కార్డు రాకపోతే వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరిగాడి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు, గసగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు,మోరిగాడి మహేష్ ,చెక్క పరశురాములు,దార్ల సిద్దులు, కటకం సుదర్శన్, మోరిగాడి లక్ష్మణ్,మోరిగాడి అశోక్,బర్ల సిద్దులు, ఘనగాని రాజు, గొడుగుదాసు,యాసారపు ప్రసాద్, మోరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, అయిలి అంజమ్మ ,ఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు.



భువనగిరిలో..

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

బొమ్మలరామారం: అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు డిమాండ్ చేశారు. ఈవిషయమై బొమ్మలరామారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.సీనియర్ అసిస్టెంట్ శోభారాణికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ...అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు ఇస్తామని గత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు, రుణమాఫీ ,ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వడంలేదని విమర్శించారు. బొమ్మలరామారం మండలంలో సుమారు 20 గ్రామాలకు సాగు,తాగునీరుకు ఉపయోగపడే షామీర్‌పేట చెరువును రిజర్వాయర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, మండల కమిటీ సభ్యులు బ్రహ్మాచారి, పున్నమ్మ, నాయకులు లక్ష్మయ్య, యాదగిరి, కేంసారం దేశెట్టి సత్యనారాయణ, మోకు దేవేందర్‌రెడ్డి, ముద్దం మసూదన్‌రెడ్డి, గోల్కొండ బ్రహ్మాచారి, లక్ష్మి ,సునీత, రేణుక, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పోయింది.. ఉగాది వచ్చింది

- మోసపోయి గోసపడుతున్న జనం
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



ఏదో చేస్తారని ఆశపడి కాంగ్రెస్‌ని గెలిపించి జనం మోసపోయి గోసపడుతున్నారని స్థానిక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు కావొస్తున్నా నేటికీ ఏ సంక్షేమ పథకాన్ని సరిగ్గా అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ఆర్భాటాల మాటలే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రైతులను, ఉద్యోగులను, రైతు కూలీలను, మహిళలను అందరిని మోసం చేశారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు నవంబర్ డిసెంబర్ అంటూ సంక్రాంతికి ఇస్తామని చెప్పి తిరిగి మళ్లీ ఉగాది పండుగకు ఇస్తామని చెప్తున్నారని ఈ ఉగాదికైనా ఇస్తారో లేదోనని చెప్పారు.రూ.2 లక్షల పంట రుణమాఫీ కూడా సరిగ్గా చేయలేకపోయారని, రకరకాల వంకలు పెట్టి ఎగ్గొట్టే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని బడ్జెట్‌లో పెట్టి, తీరా రూ.20వేల కోట్ల రుణమాఫీ కూడా చేయలేదని, ఇంకా 16 లక్షల మంది రైతులు రుణమాఫీ కాక ఎదురుచూస్తున్నారని తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, మహిళలకు రూ.2500 అమలు కాకపోగా ఇప్పుడు రాజీవ్ యువ వికాస్ పేరుతో మరో మోసానికి తరలిపారని ఘాటుగా విమర్శించారు. రాజీవ్ వికాస్ పథకంలో రేషన్ కార్డు ఉన్న ఒక్కరికి మాత్రమే అవకాశం ఇస్తామనడం సరేంది కాదన్నారు. కేసీఆర్ కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామసభలు పెట్టి అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే వీటన్నంటికీ తెరలేపారన్నారు. ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా లేరని ఎద్దేవా చేశారు. వరి కోతలు మొదలయ్యాయని, కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయడం లేదని, గన్నీ బ్యాగులు కూడా లేవన్నారు. మిల్లర్లతో ఇంకా చర్చ కూడా చేయలేదని ఆయన విమర్శించారు. సన్నరకం వడ్లకు బోనస్ అని చెప్పి ఇవ్వలేదని, ఈసారైనా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాలన్ని అస్తవ్యస్తంగా తయారయ్యాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నీల దయాకర్, మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్ బాబు, ఆమేర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, రామిణి లక్ష్మణ్, మిర్యాల మల్లేష్, బాసాని రాజు, కృష్ణారెడ్డి, ఎజాస్, ఆవుల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలోని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ జెండాను శనివారం ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు అనంతుల నర్సిరెడ్డి ,మంగ శ్రీనివాస్, బొట్లమంగపతి, వంగపల్లి నరసింహ, తండ రాములు,ఎండి గాలిపు, తండ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మాజీసీఎం నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసరి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర రైతు కార్యదర్శి ఎలిమినేటి సుధాకర్‌రెడ్డి, పార్లమెంట్ కమిటీ కారదర్శి మాటూరి శ్రీనివాస్,రైతు కార్యదర్శి నాయిని విద్యాసాగర్,విద్యార్థి అధ్యక్షులు ఆరేపల్లిరాము, పట్టణకమిటీ కారదర్శి సిరికొండ సైదులు, ఉపాధ్యక్షులు మాటూరి ఆంజనేయులు,మండల కార్యదర్శి ఏనబోయిన కనకయ్య, సీనియర్ నాయకులు మార్క్ బండి కృష్ణ, ఇటుకల స్వామి, నాగమల్లయ్య, దశరథ, సత్తిరెడ్డి, పాల్గొన్నారు.



మోటకొండూరులో..

రామన్నపేట: మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల బాధ్యులు మీర్జా ఫజల్‌భేగ్, తెలంగాణ రాష్ట్ర టీఎస్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి నకిరేకంటి గణేష్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు బత్తులసత్యం, బొబ్బలి నర్సింహ, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బలరాములు, నర్సింహ, పోచబోయిన మల్లేష్, గాదే జాని, కుర్మా మహేందర్, ఐలయ్య పాల్గొన్నారు.



భువనగిరిలో..



పంతంగి జాతీయ రహదారిపై అండర్ పాస్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని పాదయాత్ర

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పంతంగి జాతీయ రహదారిపై అండర్ పాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.శనివారం పంతంగి గ్రామశాఖ ఆధ్వర్యంలో పంతంగి గ్రామంలో ఉన్న ప్రజాసమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఈచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, ఎండిపోయిన వరి రైతులకు ఎకరానికి రూ.30వేల పరిహారం ఇవ్వావని కోరారు. పంతంగి గ్రామం నుండి చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి ఆర్డీఓ వెల్మ శేఖర్‌రెడ్డికి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి మండల కమిటీ సభ్యులు బోయ యాదయ్య, చిరిక అలివేలు, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సబ్ శాఖ1 కార్యదర్శి నేరడి మహేష్, సబ్ శాఖ 2 కార్యదర్శి నందగిరి వెంకటేష్, మహిళా శాఖ కార్యదర్శి రొడ్డసోని, సీనియర్ నాయకులు, బోయనరసింహ, కడగంచి రాములు, బోయ బాల్ నరసింహ, కడగంచి మల్లయ్య, మీసాల లింగయ్య, పార్టీ గ్రామ కమిటీ సభ్యులు, బోయ మధు, రొడ్డ శివకుమార్, కడగంచి రాజన్న, సిద్దగోని శ్రీకాంత్, గ్రామ శాఖ సభ్యులు సప్పిడి కౌసల్య ,రొడ్డ శ్రీకాంత్, సుక్క శ్రీకాంత్ బర్రె రాజు పెరియర్, బోయ సాయికిరణ్, బోయ పృథ్వీరాజ్,బోయ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణకేంద్రానికి చెందిన నరిశెట్టి కరుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్‌గౌడ్, శ్రీనివాస్, బెడిద కృష్ణ, అంకతి భాస్కర్,దిడ్డి నర్సింహులు, చింతం వేణు, కుంట కర్ణాకర్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురంలో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే సందర్భంగా కులరహిత వ్యవస్థపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ పల్లెపాటి నరసింహులు, రాజాపేట పోలీస్ బృందం ఏఎస్ఐ ప్రకాష్, గ్రామపెద్దలు, యువకులు చల్లూరు పోచయ్య కలకుంట్ల ఉప్పలయ్య, కలకుంట్ల పోచయ్య డొంకెన భాస్కర్, కలకుంట్ల సంపత్, కలకుంట్ల రామచంద్రం, కలకుంట్ల కరుణాకర్, కలకుంట బాలస్వామి, శాగరాజీవ్, జంగ ప్రశాంత్, కలకుంట్ల సతీష్, కలకుంట్ల చింటూ తదితరులు పాల్గొన్నారు. రెండు గ్లాసుల పద్ధతి, అంటరానితనం అనే విధానాలు అమలవుతుంటే తప్పకుండా చెప్పాలని చట్టపరమైన చర్యలు ఉంటాయని ఏఎస్ఐ ప్రకాష్ తెలిపారు.

30, 31 తేదీలలో పన్ను వసూలుకు ప్రత్యేక కౌంటర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణ ప్రజల సౌకర్యార్థం 90శాతం వడ్డీ రాయితీ గడువు ఈనెల 31తో ముగియనున్నందున ఆస్తి పన్నులు, నల్లా బిల్లుల చెల్లింపుకు సంబంధించి ఈ నెల 30న ఉగాది పండగ 31న రంజాన్ పండుగ సెలవు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ విలేఖరులకు తెలిపారు. పట్టణ ప్రజలు కౌంటర్‌లో ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించవలసినదిగా కోరారు. ఆస్తి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల విద్యాధికారి గురువారావు తెలిపారు. శనివారం పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వపరిపాలన దినోత్సవంతో పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. కలెక్టర్‌గా అక్షిత్, డిప్యూటీ కలెక్టర్‌గా హరిణి, ఎంఈఓగా గౌతమన్, ఎమ్మెల్యేగా దేవాన్ష్, ప్రిన్సిపాల్‌గా మధుర, మరికొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. అనంతరం ఎంఈఓ గురువారావును శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయినులు స్వప్న, పద్మ, గీత, రేణుక, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, దీప, లావణ్య, పూజిత పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో అత్యంత అద్భుతం సన్న బియ్యం పంపిణీ

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 3.10 లక్షల కుటుంబాలకు కడుపునిండా ఆహారం
- లబ్ధిదారులు, కార్యకర్తలు సీఎం సభకు కుటుంబ సమేతంగా తరలిరండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

సంక్షేమ పథకాలలో సన్న బియ్యం పంపిణీ పథకం కంటే అద్భుతమైన పథకం మరొకటి లేదని రాష్ట్ర పౌరసరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్ల కాంగ్రెస్ కార్యాలయంలో ఈనెల 30 ఉగాది రోజున హుజూర్‌నగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నేటి వరకు రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ పథకాన్ని 89 లక్షల కార్డులకు, రూ.10 వేల 665 కోట్ల ఖర్చు చేసి పంపిణీ చేసినప్పటికీ 80శాతం



బియ్యం దుర్వినియోగం అవుతున్నాయన్నారు. బీర్ కంపెనీలకు, రీసైక్లింగ్, పౌల్ట్రీ ఫారాలకు అనేక విధాలుగా దొడ్డిదారి పడుతూ లబ్ధిదారులకు లాభం జరగలేదన్నారు. ఈ పరిస్థితిని అధికమించేలా తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంగా సన్న బియ్యం పథకం తీసుకు వచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.81 లక్షల లబ్ధిదారులుండగా 3.10 లక్షల లబ్దిదారులకు పెంచుతూ పాత కార్డుల్లో కొత్త సభ్యులను కూడా చేర్చామన్నారు. కుటుంబంలో ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున పంపిణీ ఉచితంగా పంపిణీ చేయబోతున్నామన్నారు. ఈ సమావేశానికి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, గరిడేపల్లి, పాలకీడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, నారపరాజు సుబ్బారావు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ ఎంపీపీలు భుక్య గోపాల్, పైడిమరి రంగనాథ్, మాజీ జెడ్ పి టి సి రాపోలు నరసయ్య, సోమప్ప ఆలయ కమిటీ చైర్మెన్ చిత్తనూరు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తాళ్ల సురేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాలోత్ మోతిలాల్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నక్కా రమాదేవి, కాంగ్రెస్ నాయకులు కటికం రమేష్, బెల్లంకొండ నరసింహారావు, సప్పిడి నాగిరెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, రణపంగ నాగయ్య, చింతమల్ల సైదులు, యామిని వీరయ్య, కొణతం సీతరామరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, రంగారెడ్డి, మచ్చ శీను తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌ను కరువు మండలంగా ప్రకటించాలి

- ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి. జహంగీర్ డిమాండ్‌చేశారు. సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించి, ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుండి సాగు, తాగునీరు అందించి మండల ప్రజలు, రైతులను ఆదుకోవాలని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ప్రతి నెలా ప్రతి మహిళకు రూ.2500, ఇంటర్ పైబడి చదివిన విద్యార్థినులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. మందోళ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్లు 458, 327, 289లో గల మందోళ్లగూడెం, సింగరాయచెరువులోని నిరుపేద రైతులకు భూ సమస్య పరిష్కరించి, పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరారు. చౌటుప్పల్‌లోని వంద పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి, ప్రజలకు వైద్యసేవలు అందించాలన్నారు. మండలానికి సాగు, తాగునీటి కోసం పాలమూరు-రంగారెడ్డి గోదావరి, కృష్ణా జలాలు అందించాలన్నారు. పిలాయిపల్లి కాల్వ నుండి పిల్ల కాల్వల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని కోరారు. ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనికోరిన అందరికి పనులు కల్పించాలని డిమాండ్‌చేశారు. దినసరి కూలి రూ.800 ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. ప్రజాపంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. మధిర తండాల్లో నూతన రేషన్ దుకాణాలను ప్రారంభించాలని తెలిపారు. స్థానిక పరిశ్రమలు వెదజల్లే వ్యర్థ రసాయనాలు, కాలుష్యాన్ని అరికట్టాలని డిమాండ్‌చేశారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ భూమలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, రాగీరు కిష్టయ్య, మండలకార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండలకమిటీ సభ్యులు కొండె శ్రీశైలం, పొట్ట శ్రీను, పల్లె మధుకృష్ణ, బోదాసు వెంకటేశ్, ఆదిమూలం నందీశ్వర్, మీసాల శ్రీను, కొంతం సుశీల, రొడ్డ సోని, చెరుకు లక్ష్మమ్మ, రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యురాలు చీరిక అలివేలు పాల్గొన్నారు.

అనాథపిల్లల జీవితాల్లో వెలుగులు





- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మల్యాల గ్రామ పరిధిలో ఆశీర్ మిషన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... చుట్టుపక్కల గిరిజన తండాలు ఉండడంతో విద్యకు దూరంగా ఉన్నారని,ఇలాంటి స్వచ్ఛంద సేవలతో అనాథ పిల్లలకు అండగా ఉంటుందని అన్నారు. మంచి విద్యను అందిస్తున్నందుకు మా ప్రజల తరపున ఆశీర్వాద్ ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలిపారు.పాస్టర్ ఆశీర్వాద్ మాట్లాడుతూ.. ఆశీర్ చిన్నపిల్లల అనాథాశ్రమం తో పాటు,అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వారికి విద్యతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని. త్వరలో ఈ భవనాన్ని పూర్తిచేసి పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం చదువుకోవడానికి అన్ని రకాల ఏర్పాటులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు కాంగ్రెస్ నాయకులు, మండల నాయకుడు పాల్గొన్నారు.

బీసీ బడ్జెట్‌ను సవరించి రూ:25 వేల కోట్లకు పెంచాలి

- చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-భువనగిరి



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చి ఆరు నెలలలోపే అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని అధికార వచ్చి ఏడాది పూర్తయినా కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వెనకబడిన తరగతుల సంక్షేమని గాలికి వదిలిందని చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ పైళ్ల ఆశయ్య విమర్శించారు. శనివారం స్థానిక దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జయరాములు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.బీసీ బడ్జెట్‌ను సవరించాలని, రూ:25 వేల కోట్లకు పెంచాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేతి వృత్తుదారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా పైళ్ల ఆశయ్య మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లక్ష బీసీ సంక్షేమానికి రూ: 11,405 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం యాట 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడానికి వెంటనే బీసీ బడ్జెట్ సవరించి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ ఫెడరేషన్లు సుమారు 20 పైగా ఏర్పాటు అయినటువంటి వాటికి పాలకవర్గా లేక ఫెడరేషన్ అన్ని కూడా నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసిన వారందరికీ రూ:10 లక్షల వరకు వ్యక్తిగతరు రుణాలు అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. వివిధ సొసైటీలకు రుణాలు రూ.30 లక్షల వరకు అందించాలని, గీత,చేనేత కార్మికులకు ఇతర వృత్తిదారులందరికీ పెన్షన్లు పెంచుతామని ప్రభుత్వంఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు సొసైటీలకు ఐదెకరాల స్థలం, రెండో విడత గొర్రెల పంపిణీ, చేనేత రజకక్షౌర,మత్స్యకారులకు ఇతర వివిధ వృత్తిదారులకు, సంచార జాతులు సంక్షేమానికి ప్రభుత్వ వచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల మాజీ జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు, గొర్ల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నరసింహ, మద్దెపురం రాజు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్‌క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతరబోయిన సత్యనారాయణ ,వృత్తిసంఘాల నాయకులు దూపటివెంకటేష్, గాజుల ఆంజనేయులు, ముదిగొండ కృష్ణ,అంతటి అశోక్, అవనిగంటి స్వామి, వడ్డేమాన్ రవి,కట్ట మల్లేశం,ఎల్లాంల సత్యనారాయణ, పాండాల మైసయ్య, పాక జహంగీర్,ఎరుకల భిక్షపతి, సిరికొండ దేవదాస్,మచ్చ భాస్కర్,మధ్యపురం బాలనర్సింహ, లింగయ్య, రమేష్ పాల్గొన్నారు.

రంజాన్ పండగ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, మసీదులో రంజాన్ పండుగ ఇఫ్తార్ విందులో బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఒకే చోట ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చెదని ఈ సంవత్సరం మన ప్రభుత్వం వచ్చాక పలు చోట్ల ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు. ఈ నెలవంక చూసినప్పటి నుండి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏమల ఏలేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నసిరుద్దీన్, మండల సీనియర్ నాయకులు కళ్లెం జాంగిర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్, సుంచు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ కృషి

ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ముస్లింల సంక్షేమ కోసం మాజీ సీఎం పాటు పడ్డారని ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు అన్నారు. శనివారం పట్టణంలోని చిన్న మసీదులో ముస్లిం లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ప్రభుత్వంలో అవంతిపురంలో ముస్లింల కోసం 6 ఎకరాలు కేటాయించిందని దాని అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల కేటాయించామని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో రూ.2 కోట్లు షాదిఖానా నిర్మాణానికి మంజూరు చేసామని ప్రస్తుతం ఆ నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ముస్లింలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని ఇకమీదట కూడా వారికి అన్ని విధాలు గా అండదండలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అమరేందర్ రెడ్డి చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాగార్జున చారి మోషన్ అలీ,ఎడవల్లి శ్రీనివాసరెడ్డి నారాయణరెడ్డి కర్నాకర్ రెడ్డి బాబయ్య నల్లమోతు సిద్ధార్థ, ఇలియాస్, మాగ్దూమ్ పాషా , మాజిద్ ముస్లింమత పెద్దలు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస నిపుణులు చారు గుండ్ల రాజశేఖర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ రాష్ట్రస్థాయి సంకల్ప ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. శనివారం హైదరాబాదులోని జేఎన్‌టీయూలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలలో సేవలు అందించిన 15 మందిని గుర్తించి సంస్థ అవార్డులు అందజేసింది. అందులో భాగంగానే సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుండ్రా రాజి, సెక్రెటరీ రామలింగారెడ్డి, విశ్రాంత డీఎస్పీ ఉమాకాంతారెడ్డి, భార్గవిల చేతుల మీదుగా రాజశేఖర్ అవార్డును అందుకున్నారు. వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే సమాజం కోసం తన వంతుగా విజయీబావ ట్రస్ట్ పేరిట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇవ్వడంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమగ్రేడ్ సాధించిన 120 మంది విద్యార్థులకు అవార్డులను అందజేసినందుకుగాను సంకల్ప ఫౌండేషన్ అవార్డును అందించింది. కాగా రాజశేఖర్‌కు అవార్డు రావడం పట్ల పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి తీగల నరేష్, అవోపా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, కిట్స్ కాలేజీ చైర్మెన్ నీల సత్యనారాయణ, స్వర్ణభారతి ట్రస్ట్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు తదితరులు అభినందనలు తెలిపారు.

తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి పట్టాభిషేకం చేయాలి

పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి పట్టాభిషేకం చేయాలని పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల్ 31వ వార్షిక శ్రీ విశ్వవసు ఉగాది స్వాగతం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అలిసేరు గోవర్ధన్ హాజరై మాట్లాడారు. తెలుగు భాషలోని మాధుర్యం మాట్లాడుతున్నప్పుడు వెలువడుతున్న ధ్వని తరంగాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో ఏ భాషకు లేని ప్రత్యేకత తెలుగు భాషకు ఉందన్నారు. అనంతరం పలువురు కవులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షర సేవ పురస్కార గ్రహీత గుమ్మి రాంరెడ్డి, డాక్టర్ దాసోజు పద్మావతి, వనం చంద్రమౌళి, దండుముడి శ్రీశైలం, సాదు వెంకన్న, యాట వెంకటేశం, ఎమ్.డి.షరీఫ్, రమాదేవి, మోటె సత్తయ్య, బడుగు శ్రీరాములు, కానుగుల వెంకటయ్య, గోశిక బాలనర్సింహ, పున్న సత్యనారాయణ, యూసుఫ్, గుండు వెంకటేశం, సునీత, విద్యారాణి, బొబ్బిళ్ల శ్రీరాములు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

నవతెలంగాణ-సూర్యాపేట



అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహిస్తున్నట్లు వాసవి యూత్ క్లబ్ సభ్యులు తెలిపారు. అమావాస్య తిథి సందర్భంగా శనివారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ గుమ్మడివెళ్లి శ్యాంసుందర్, రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్,యూత్ క్లబ్ ట్రెజరరీ మైలవరపు సతీష్, ఐఈసిలు రవీందర్, తోట శ్యాంప్రసాద్ ,రుద్రంగి రవిశశి, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, డీఐ మిట్టపల్లి రమేష్, చందా వెంకన్న, ఇమ్మడి రాజేందర్, చొక్కా రావు తదితరులు పాల్గొన్నారు.

నా దేశ పౌరసత్వాన్ని రద్దు చేయండి

- రాష్ట్రపతి, గవర్నర్‌ను కోరిన యువకుడు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అవమానించారు నా పౌరసత్వాన్ని రద్దు చేసి దేశం వెలుపల ఎక్కడైనా వదిలేయండి అని భారత రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్, ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్ లకు వినతిపత్రాలు సమర్పించిన యువకుడి ఉదంతం వెలుగులోకి వచ్చింది.. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన దాసరాజు శ్రీనివాస్ 11,14,122 సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. అ భూమిని సబ్ కలెక్టర్, తహసీల్దార్ ఎంత వరకు చర్యలు తీసుకొన్నారని తెలుసుకునేందుకు మార్చి 1, 2025న వెళ్లగా బయటకు నెట్టించారని ఆ యువకుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. భారత పౌరుడిగా అడిగేందుకు వెళితే ఇలా చేశారని అలాంటి సమయంలో పౌరసత్వం ఉండి లాభం లేదని రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. లేకుంటే హిందూ ధర్మ ప్రకారం ఆత్మహత్య చేసుకుంటానని పేర్కొన్నారు. 4 పీజీ కోర్సులు, 4 డిగ్రీలు చేసిన తాను పౌరుడిగా అడిగితే సమాధానం ఇవ్వకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు.

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును యథావిధిగా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టం చేయాలని 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.నేడు అమరవీరుల స్తూపం వద్ద చలో ఢిల్లీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంపై బీసీలు ఒత్తిడి పెంచడానికి ఏప్రిల్ రెండో తేదీన వేలాది మందితో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ,అంబేద్కర్ యువ యువజన సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ,ఎర్రబెల్లి దుర్గయ్య ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ ,పి వి నాయుడు నక్క నాగరాజు ,దోనేటి శేఖర్ కవిత తదతరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఉగాది సంబరాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల పరిధిలోని అనంతారంలో గల ఆదర్శ పాఠశాలలో శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాలు ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయం యొక్క మాధుర్యాన్ని, కొత్త ఆరంభం యొక్క ఉత్సాహన్ని, వేడుకల సుగందాన్ని ఆలింగణం చేసుకుంటూ, పాఠశాల మామిడి ఆకులు మరియు పూలతో అలంకరించబడి నూతన సంవత్సర ఉగాది సంబరాలను ఎంతో ఆనందంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు చాంద్ పాషా, మరియు ఇందిర మాట్లాడుతూ ఉగాది పండుగ వసంత రుతువును స్వాగతిస్తూ, ఆ సమయంలో ప్రకృతి కొత్త ఆకులు కొత్త ముగ్గులు వికసించి వసంతకాలపు ఉగాది స్ఫూర్తితో కూడిన తాజా గాలిని అందిస్తుందన్నారు. ఆశ్చర్యానికి మామిడి, విచారానికి వేప, ఆనందానికి బెల్లం. ఈ పండుగ మీ జీవితాన్ని అన్ని రకాల రుచులతో పరిపూర్ణ సమతుల్యతతో నింపుతుందన్నారు. ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులలో సాంస్కృతిక ప్రశంస, సృజనాత్మకత మరియు సమాజ స్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి ఉత్సవాలు ప్రాముఖ్య తనిస్తాయన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అన్నదాన కార్యక్రమాలు అభినందనీయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం రాజపేట గ్రామాలలో ఆర్యవైశ్యులు ప్రతినెల నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల సేవలు అభినందనీయమని పలువురు ప్రశంసించారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద, రఘునాథపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహణ పట్ల పాల్గొన్నవారు ఆర్యవైశ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, మాశెట్టి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, గంగిశెట్టి రాజు, నంగునూరు కృష్ణమూర్తి, సింగారం పెంటయ్య, మొలుగు సోమలింగం, ఇమ్మడి నర్సింలు, పుసునాల సాయికృష్ణ, నంగునూరు సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద పట్టణ శాఖ అధ్యక్షులు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

పత్తి,మిర్చి కూలీలకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పత్తి, మిర్చి కోతకు వెళ్లే వలస కూలీలకు ప్రభుత్వ పరంగా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని టీఎస్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తామన్నారు ఈ విధంగా తెలియజేస్తున్నారు శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గం అనగా గరిడేపల్లి మేళ్లచెరువు పాలకీడు బేతోలు చిలుకూరు మఠంపల్లి తదితరు గ్రామాల నుంచి రోజువారీమహిళా కూలీలకు ఆటోలలో వీరు వెళ్ళేది దొండపాడు మల్లారెడ్డి గూడెం చింతలపాలెం మండలం తదితర గ్రామాలకి ఆంధ్ర ప్రాంతం గ్రామాలకు, ఈ పత్తి, మిర్చి కోతలకి వెళ్తున్నారన్నారు.ఈ ప్రయాణంలో ఈ మధ్యకాలంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు వదులుతున్నారని,వారిని కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకుడు గుండెపోయిన వెంకన్నయాదవ్, రవి, సాముల కోటమ్మ, అమరవారపు ,స్వరూప, వీరమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

నవతెలంగాణ-కోదాడ టౌన్



మునగాల మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా ఖాజాబీ మనవరాలు షేక్ జాస్మిన్ జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీటు సంపాదించారు. విద్యార్థిని కోదాడ ఎలైట్ క్రిమోటిన్ స్కూల్‌లో ఐదవ తరగతి వరకు చదువుకున్నారు.కుమార్తె నవోదయలో సీటు సంపాదించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు షేక్ సలీం. మీర.సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందిస్తున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమట్ల వెంకటేశ్వరరావు. దేవరంవెంకటరెడ్డి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు. అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్కూలు యజమాన్యానికి, విద్యార్థిని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సువెన్ ఫార్మా ,అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కుడకుడలో గల ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు ఆయన నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు.ప్రతి ఒక్కరూ కుడకుడ లోని పేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. నేడు విద్య, వైద్యం ఖర్చులు పెరిగి మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజుల సమస్యలు లేకుండా ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు భోధన అందిస్తున్నారని తెలిపారు. కావున పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. కుడకుడ ప్రభుత్వ పాఠశాల నందు గ్రౌండ్, టాయిలెట్‌ల నిర్మాణం చేయడానికి మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్సీ , ఎంపి నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట గదిని ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, స్థానిక మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సువెన్ ఫార్మా హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పీఆర్‌ఓ సైదులు, అక్షర రాంరెడ్డి, కాళిదాసు, పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎమ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం లకు అండగా కాంగ్రెస్ పార్టీ...

ముస్లింలకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక 16,19 వార్డు లో ఉన్న మఘ్ ఫిరా మసీదు వద్ద మాజీ కౌన్సిలర్ జహీర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంలో 30 రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేస్తు ముస్లింలు అల్లాను తలుచుకుంటూ ప్రార్ధనలు చేస్తారన్నారని పేర్కొన్నారు. గతంలో సూర్యాపేట మున్సిపాలిటి 34 వార్డులు ఉన్నప్పుడు జనరల్ రిజర్వేషన్ లలో 4 సీట్లు ముస్లిం లకు కేటాయించిన ఘనత రాంరెడ్డి దామోదర్ రెడ్డిదే అని తెలిపారు. ముస్లింలకు అన్ని రంగాలలో దామోదర్ రెడ్డి ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. రంజాన్ పండుగ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, బైరు శైలేందర్,కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, శబరి, గుణగంటి వంశీ, అయూబ్ ఖాన్, నాగుల వాసు, రావుల రాంబాబు, నర్సింగ్ మహేష్,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 25 శాతం సబ్సిడీ చెల్లింపునకు గడువు పొడిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు ఆన్ లైన్ సాంకేతిక సమస్యలు తలెత్తుడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామందికి ఇప్పటివరకు ఎలాంటి మెసేజ్లు రాలేదని కనీసం దాని గురించి తెలుసుకోవడానికి వెళ్లిన మున్సిపల్ ఆఫీసుల్లో సర్వర్ బిజీ అని చెప్తున్నారని అన్నారు. ఈ నెల 31 తో గడువు ముగిస్తుండడంతో ఆన్లైన్ సాంకేతిక సమస్యతో ఫీజులు చెల్లించలేని వారి పరిస్థితి ఏమిటన్నారు. పక్క పక్కన ఉన్న ప్లాట్ లకు కూడా ఎల్ఆర్ఎస్ ఫీజు భారీ తేడాతో ఫీజు నిర్ణయించబడుతుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఆటోమేటిక్ గా ఆన్లైన్ లోనే ఫీజు ఖరారు చేస్తుందని దానివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో దరఖాస్తులు చేసుకున్నవారు ఏ కారణం చేతనైనా వారి దగ్గర రసీదు లేకపోతే ప్లాట్ల క్రమబద్ధీకరణ ఫీజు చెల్లింపునకు తీవ్ర ఆటంకం జరుగుతుందన్నారు. సర్వర్ బిజీ, ఆన్లైన్ సాంకేతిక సమస్యల కారణంగా, ఉగాది, రంజాన్ పండుగ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువు మరో నెల రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, భూతం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ నాయక్‌ను కలిసిన ఊషయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్‌ను శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య కలిశారు. శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నకిరేకల్ మండల అధ్యక్షులు యేసుపాదం, కేతేపల్లి మండల అధ్యక్షులు కంపసాట శ్రీనివాస్, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి.పల్లె నరేందర్ రెడ్డి. అనిల్ రెడ్డి. రమేష్ పాల్గొన్నారు.

పేదలకు రేషన్ పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

అజీజియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 17వ రంజాన్ రేషన్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. మిర్యాలగూడ చుట్టుపక్కల దాదాపు 20 మండలాల్లోని పేద , వితంతు ,నిస్సహాయులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ రియాజ్ సాహెబ్ మాట్లాడుతూ, 1250 కుటుంబాలకు రేషన్ ప్యాకేజీలను ప్యాక్ చేసి పంపిణీ చేయడంలో నిస్వార్థంగా సహాయపడ్డ అన్నిరకాల టీమ్ సభ్యులకు 10 రోజులనుండి రాత్రి పగలు సేవ చేస్తున్న వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు హాఫిజ్ అర్షద్, ముఫ్తి ఉమర్, సామాజిక కార్యకర్త మహమ్మద్ మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.

బాజకుంటలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని బాజకుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అంటరానితనం, బాల వివాహాలుములు, కుల వివక్ష, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం మొదలగు అంశాల మీద వారికి అవగాహన కల్పించుట జరిగినది. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్ రావ్ ఎంపీవో సుధాకర్, ఎంఆర్ఐ, తరుణ్, ఏఆర్ఐ భవాని, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన దినకూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన అనేక హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎన్నికల ముందు గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ కార్మికులకు మేము అధికారంలోకి రాగానే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామన్నారన్నారు. వారి అకౌంట్లోకి డైరెక్టుగా డబ్బులు వేస్తామని చెప్పి వేయలేదన్నారు. కార్మికులకు ఇండ్లు లేక ఎంతోమంది నిరుపేదలు కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పదేండ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు లేనివారికి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డునే ఆధారం చేయాలని కోరారు. ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మీ కింద ఆడపిల్లకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చింతల. వెంకటమ్మ, మోదాల గోపమ్మ, చింతలమంగమ్మ, నాగవల్లిమంగ చంద్రకళ, సైదమ్మ, భారతమ్మ పార్వతి, రమణ, సైదమ్మ పద్మ, శారద, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో అధ్యక్షులు పదవీ విరమణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ డిపో ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో అధ్యక్షులు ఎండి ఎగ్బాల్ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, సీఐ, సూపర్వైజర్స్, సీఐటీయూ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీఎస్‌రెడ్డి, రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ, రీజియన్ ఉపాధ్యక్షులు ఎంసీ మౌళి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి అన్నదానం చేసి అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రుద్రవరం యాదగిరి, బోనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య, భువనగిరి పార్లమెంట్ ఎస్సీ సెల్ నాయకుడు చింత లక్ష్మణ్, రాష్ట్ర నాయకుడు చెన్నారపు సత్తయ్య, జిల్లా నాయకులు పుల్లెంల మురళిగౌడ్, లింగాల నరేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి మండలంలో కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివారాజ్‌గౌడ్ సేవలకు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. శనివారం భువనగిరి మండలం ఆకుతోటబావితండా గిరిజన గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కేతావత్ రాకేష్, అదే గ్రామ పంచాయతీ పరిధిలోని కాండ్లకుంటతండాకు చెందిన గుగులోతు ఉపేందర్ కుటుంబానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పచ్చిమట్ల శివారాజ్‌గౌడ్ వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ఇటీవల ఆకుతోటబావితండా గ్రామానికి చెందిన కేతావత్ పాండు బుజ్జిమ్మ దంపతుల చిన్న కుమారుడు రాకేష్ అగ్ని ప్రమాదంలో గాయం కావడంతో అతనికి ఆర్థికసాయం కింద రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాండ్లకుంటతండాకు చెందిన గుగులోతు లింగ్య కుమారుడు గుగులోతు ఉపేందర్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివారాజ్‌గౌడ్ రూ.10వేల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కేతావత్ ఉమ్లానాయక్, గుగులోతు తిరుపతినాయక్, గుగులోతు లచ్చీరాంనాయక్, మెగావత్ హన్మ, నరసింహ, బానోతు రామచందర్, ధరావత్ మంగ్త, గుండాల సత్యనారాయణ, బిచ్చ, బాలు, లాలు, వెంకటయ్య, నరసింహ, రాజు పాల్గొన్నారు.

కంపచెట్లు తొలగించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాల్ గూడ శ్మశాన వాటికకు పోయే దారిలో పెద్ద మడుగు ఉన్నది. కంప చెట్లు పెరిగి దారి వెంట వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా మరణించినప్పుడు పార్థివ దేహం తీసుకెళ్లడానికి స్వర్గలోక రథం వెళ్లడం లేదు. అటువైపు నుండి సాగర్ రోడ్డు కు రైతులు తమ పొలాల వైపు వెళ్లే దారి. బైక్ ల మీది వెళ్లేవారు ఆ మడుగులో పడుతున్నారు. కంప చెట్లు తొలగించి రెండు గూణలు నాలుగు ట్రిప్పుల మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేయించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. శాశ్వత పరిష్కారంగా హనుమాన్ టెంపుల్ నుండి సాగర్ రోడ్డు వరకు డబల్ సీసీరోడ్డు నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

మండల సమాగ్రాభివృద్ధి కోసం సీపీఐ(ఎం) పాదయాత్ర

నవతెలంగాణ-కట్టంగూర్



మండల సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 తేదీ నుండి14 వరకు నాలుగు రోజులపాటు 130 కిలోమీటర్ల మేర పల్లె, పల్లెన పాద యాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదవాళ్ళందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్ర చారి, కట్టబుక్కయ్య జాల రమేష్, ఊట్కూరు సుజాత శ్రీను, జాల అంజనేయులు, చిలుకూరు సైదులు, మసుకు రవీందర్, లక్ష్మయ్య ఉన్నారు.

లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ మంత్రి వర్గంలో లంబాడీలకు మంత్రి పదవీ కేటాయించాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు జటావత్ రాజ శేఖర్‌నాయక్ శనివారం మండల కేంద్రంలో అన్నారు. ప్రజాపాలన ముసుగులో ప్రభుత్వం లంబాడీలకు తీవ్ర అన్యాయం, మోసం చేస్తున్నదని విమర్శలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుంటే పార్టీలకు, సంఘాలకు, అతీతంగా బంజారా బిడ్డలుగా అందరం కలిసి పోరాడుదామని అన్నారు.మనకు రావాల్సిన మంత్రి పదవిని కొట్లాడి సాధించుకుందామని పిలుపునిచ్చారు.

రాజీవ్ యువ వికాసనికి సర్వర్ తిప్పలు



- సర్వర్ దెబ్బతో నిలిచిపోయిన క్యాస్ట్, ఇన్ కం సర్టిఫికెట్లు
- 5వ తేదీ దరఖాస్తు చివరి రోజు కావడంతో దరఖాస్తుదారుల్లో గుబులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాజీవ్ యువ వికాసం స్కీమ్ ద్వారా యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకుంటూ రూ.50 వేల నుండి, రూ.4 లక్షల వరకు వివిధ పనుల ద్వారా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపుతూ లబ్దిచేకూర్చాలని ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం స్కీం ప్రవేశ పెట్టడంతో గత ఐదు రోజుల నుండి లబ్ధిదారులు మీసేవ కేంద్రాల వద్ద క్యూకాడుతున్నారు. స్కీంలో లబ్ధి పొందేందుకు లబ్దిదారులకు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి కావడంతో, తెలంగాణ రాష్ట్రం ఇన్కమ్ సర్టిఫికెట్లు ప్రధానంగా అవసరం ఉండడంతో మీ సేవ కేంద్రాలలో దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకు ంటున్నారు. క్యాస్ట్, ఇన్కమ్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తుదారుడు, తర్వాత తాహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుంది. గత వారం రోజుల నుండి సర్వర్ సమస్య వస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో కంప్యూటర్ సిస్టం ల ద్వారా పని చేస్తుండడంతో ఆన్లైన్ సమస్యలు వస్తున్నాయని తాసిల్దార్ కార్యాలయ సిస్టం ఆపరేటర్లు వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో దరఖాస్తు చేసు కుంటుండడంతో, నెట్వర్క్ ప్రాబ్లమ్, సర్వర్ సమస్య వస్తుందని తహసీల్దార్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్లు చెబుతున్నారు. తైసిల్దార్ కార్యాలయంలో సర్వర్ పని చేయడం లేదని, వారం రోజుల నుండి మీసేవ సెంటర్ల ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెనుకబడిన తరగతుల వారు, దరఖాస్తులు చేసుకున్నవారు తిండి తిప్పలు మాని, మండుతున్న ఎండలలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని, గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని ,పని కావడంలేదని వాపోతున్నారు. వారం రోజుల నుంచి సర్వర్ మోరాయిస్తుందని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆపరేటర్లు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ముందు, గతంలో రోజుకు 20 నుండి 30 సంఖ్య వరకు కాస్ట్ ఇన్కమ్ దరఖాస్తులు వచ్చేవాన్ని నేడు 600 నుండి 1000 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని ఆపరేటర్లు వాపోతున్నారు. రాజీవ్ యువ వికాసం స్కీం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాటి నుండి , కొత్త గా కాస్ట్, ఇన్కమ్‌స్కీమ్ అర్హత కొరకు ప్రజలు తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ



తప్పనిసరి వెళ్లాల్సిన పరిస్థితి. 2017 తర్వాత ఉన్న యాస్టిన్ కం సర్టిఫికెట్లు చెల్లుతాయని ప్రభుత్వ అధికారులు చెబుతున్నప్పటికీ, 2017 పూర్వం ఉన్న క్యాస్ట్ , ఇన్కమ్ చెల్లుబాటు కాకపోవడంతో ఏమీ చేయలేక రాజీవ్ వికాసం దరఖాస్తు చేసుకోవాలని యువత తాసిల్దార్ కార్యాలయం చెట్టు తిరగాల్సి వస్తుంది.

వరుస సెలవులతో దరఖాస్తుదారుల బేజారు

రాజీవ్ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 5 చివరి తేదీ కావడరో ఈ మధ్యలో ఉగాది, రంజాన్, మరుసటి రోజు రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. 30 ఆదివారం ఉగాది, 31 సోమవారం రంజాన్, ఏప్రిల్ 1 మంగళవారం ప్రభుత్వ సెలవు దినం ప్రకటించడంతో క్యాస్ట్, ఇన్కం ఎప్పుడు పొందుతామని, మధ్యలో మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో, రాజీవ్‌యువ వికాసానికి దరఖాస్తు ఎప్పుడు చేసుకుంటామని, దరఖాస్తుదారులకి అయోమయ పరిస్థితి నెలకొంది.

ఎస్సారెస్పీ నీళ్లు రాక వేలాది ఎకరాల్లో పంట నష్టం

- మొగ్గయగూడెంలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన
- రచయిత జూలూరు గౌరీ శంకర్, సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్ కుమార్ బృందం

నవతెలంగాణ చివ్వెంల



వరి పొలాలు చేతికి వచ్చే దశలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీళ్లు ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాల పంట ఎండిపోయిందని ప్రముఖ రచయిత జూలూరు గౌరీ శంకర్, సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్ కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని మొగ్గయ్యగూడెం గ్రామంలో ఎండిన పంటల పొలాలను శనివారం సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్‌కుమార్, రచయిత జూలూరి గౌరీశంకర్ బృందం ఎండిన పంట పొలాల రైతులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా బృందం ఎదుట రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గతంలో మాదిరి గానే కాలువల ద్వారా నీళ్లు వస్తాయని నమ్మి పంటలు వేస్తే మొత్తం ఎండి పోయాయాని, పొట్ట కొచ్చిన దశలో ఉన్నా కొంత పంట అయిన కాపాడుకుందామని ఒంటి మీద ఉన్నా బంగారం అమ్మి బోర్లు వేసిన చుక్క నీరు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడిలో పది శాతం వచ్చే పరిస్థితి లేదని, తమని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. ఒక ఎకరాకి రూ.30 వేల నష్ట పరిహారం ఇచ్చి ఎండిన పంట పొలల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్లాలని రైతులు ఈ బృందాన్ని కోరారు. పొట్టకొచ్చిన పంటలను నీళ్ళులేక పశువులకు అమ్ముకునే పరిస్థితోచ్చిందని తెలిపారు. కనీసం ఒక్క తడికైనా నీళ్లిస్తే కొంత మంది రైతులు అయిన ఎక్కువ అప్పుల బారిన పడకుండా ఉంటారని, స్థానిక మంత్రి ఉత్తమ్ స్పందించి ఇంకోక్కతడికన్నా నీళ్లివ్వాలని కోరుతున్నామని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, కొలికపంగు వాసు, మండల అధ్యక్షులు చెరుకు నగేష్, రైతులు కొనకంచి వీరభద్రయ్య, నారాయణ రెడ్డి, లక్ష్మి, భూక్యా వాల్య, మద్రు వినయ్, బాలు, కట్టంగూరి వెంకటనర్సు, శిగ ఉప్పలయ్య, రాజ్యం, గోపాల్ రావు, వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి జిల్లా సమస్యలతో విన్నపం

నవతెలంగాణ-మఠంపల్లి

సూర్యాపేట జిల్లాకు మీరు ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా వస్తున్నారు. ఈసందర్భంగా మీకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ముఖ్య సమస్యలపై విన్నపం జిల్లా నుండి సాగర్ ఎడమ కాలువ పోతుంది. కాలువపై 54 లిఫ్ట్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న లిఫ్టులు మరమ్మతులకు నోచుకోక సరిగా నడవడం లేదు. లిఫ్ట్లన్నంటిని పూర్తిగా ప్రభుత్వమే నడిపించాలి. ఎస్ఆర్ఎస్‌పీ కాలువ నిర్వహణ లోపంగా ఉంది. నీటి విడుదల సక్రమంగా నిర్వహించాలి. జిల్లాలో హుజూర్‌నగర్ నియోజక వర్గంలో 14 సిమెంట్ ప్రశ్నలు ఉన్నాయి. పదివేల మంది పైగా కార్మికులు ఉన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్‌లో డాక్టరు, పూర్తయి సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలి. హుజూర్‌నగర్‌లో ఉన్న 100 పడకల ఏరియాస్పత్రి జిల్లా ఆసుపత్రిగా గుర్తించి అన్ని రకాల జబ్బులకు సంబంధించిన డాక్టర్లను, సిబ్బందిని నియ మించాలి. వేలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదివేందుకు ప్రయివేట్ కళాశాలలను ఆశ్రయి స్తున్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 36 వేల ఎకరా లకుపైగా పత్తి,మిర్చి పంటలు పండిస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లేక రైతన్న తీవ్ర ఇబ్బందులు ఏరుకుంటూ,ఏండ్ల తరబడి ప్రభుత్వ కొనుగోలు కేంద్రం, ప్రభుత్వ శీతల కొరకు ఎదురు చూస్తున్నారు.రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాకేంద్రంలో పండ్ల మార్కెట్, జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని గత పాలకుల హామీలు ఇచ్చారు.దానిపై మీరు దృష్టారించాలి. పాలకవీడు, మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల మీదుగా వెళుతున్న గూడ్స్ రైలు మార్గాన్ని ప్యాసింజర్ రైలు వచ్చేవిధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. గిరిజనులు, ఇతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. మట్టపల్లి మహాక్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలి. జిల్లాలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో భవనాలు, క్వార్టర్లు శిథిలావస్థకు చేరాయి. వాటన్నంటిని నూతన భవనాలు నిర్మించాల్సి ఉంది.

ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

- మాజీమంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన శుభాకాంక్షలను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వావసునామ సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరారు. ప్రజలందరి జీవితాల్లో సరికొత్త ఆశలు చిగురించాలని పేర్కొన్నారు.ఈ విశ్వావసు నామ సంవత్సరం లోనైనా పాలకులకు ప్రజలపై విశ్వాసం పెరగాలని తెలిపారు. ప్రభుత్వం పట్టించుకోకున్నా ప్రకృతి కరుణించాలని పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ఇకముందు పంటలు మంచిగా పండాలని తెలిపారు. రైతులతో పాటు అన్నీ రంగాల ప్రజలు అభివృద్ధిలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని పూజలు

నవతెలంగాణ-చండూరు

శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గండూరి జనార్దన్, కురుమ సంగం అధ్యక్షులు అందిర్కరాజశేఖర్ ప్రత్యేక పూజలు శనివారం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్ మా ట్లాడుతూ ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డికి త్వరలో మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా మంత్రి పదవి వస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శనివారం క్యాంపు కార్యా లయంలో చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 210 మంది లబ్దిదారులకు ఆయా మండల, గ్రామ, వార్డు నాయకుల సమక్షంలో ఈ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు వైద్య, ఆర్థిక సహాయాన్ని అందించడం సర్కారు లక్ష్యమని తెలిపారు. లబ్దిదారులు ఈ నిధులను ఉపయోగించుకుని ఆరోగ్య సమస్యలను అధిగమించి, క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టసుఖాల్లో తమ పార్టీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నప్రసాదం పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఐవీఎఫ్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వాస్పత్రి ఆవరణలో అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు చీకటిమల్ల రాములు గురుస్వామి, జిల్లా వాణిజ్య కమిటీ అధ్యక్షులు కుక్కుటకు చంద్రశేఖర్, వాసవి క్లబ్ రీజినల్ చైర్మెన్ తాటిపల్లి రవీందర్, సోమ కృష్ణమూర్తి, కుకుటపు అశోక్, బిజ్యాల శ్రీనివాస్,ఆర్థనవీన్, సభ్యులు పాల్గొన్నారు.